నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

03.
16 అక్టోబర్ 2024
పేజీలు 8


**కార్లోస్ అల్కారజ్**

వింబుల్డన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌ను స్పెయిన్ క్రీడాకారుడు కార్లోస్ అల్కారజ్ గెలుచుకున్నాడు. లండన్‌లో జూలై 14న జరిగిన ఫైనల్లో సెర్బియా క్రీడాకారుడు నొవాక్ జొకోవిచ్‌పై విజయం సాధించాడు. విజేతకు రూ.28.60 కోట్లు, రన్నరప్‌నకు రూ.14 కోట్లు ప్రైజ్‌మనీ దక్కింది. అల్కారజ్ వరుసగా రెండో ఏడాది వింబుల్డన్‌ను గెలుచుకున్నాడు. ఆరు వారాల వ్యవధిలో రెండు గ్రాండ్‌స్లామ్ (ఫ్రెంచ్, వింబుల్డన్)లను కైవసం చేసుకున్నాడు.

# ‘గిరిజన హైదరాబాద్’ పుస్తకాన్ని రచించింది ఎవరు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**తెలంగాణ చరిత్ర**

**1. ఈమె తెలంగాణ తొలి దళిత మహిళా శాసనసభ్యురాలు, 1957లో కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎన్నికయిన సంజీవయ్య ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. 1969 ఆందోళన సమయంలో తెలంగాణ ప్రజా సమితికి నాయకత్వం వహించిన ఏకైక మహిళ ఈమె, రెడ్డి హాస్టల్ మొదటి సమావేశానికి అధ్యోత కూడా వహించారు. ఆమె ఎవరు?**

1) సుమిత్రా దేవి
2) టీఎన్ సదాలక్ష్మి
3) పద్మజా నాయుడు
4) ఆరుట్ల కమలాదేవి

**2. జాతరలు, జిల్లాలను జతపర్చండి?**

ఎ. జోగినాథుని — 1. నల్లగొండ
బి. తుల్జాభవాని — 2. మంచిర్యాల
సి. ఐనవోలు — 3. సంగారెడ్డి
డి. వేలాల — 4. వరంగల్

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**3. ఎస్ఆర్‌సీ (రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్), చిన్న రాష్ట్రాలపై అంబేద్కర్ అభిప్రాయాలకు సంబంధించిన అంశాల్లో సరైనవి?**

ఎ. ఒక రాష్ట్రానికి ఒకే భాష ఉండాలి. కానీ ఒకే భాష ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలు కలిగి ఉండాలి
బి. ఒక రాష్ట్రంలో ఒక మెజారిటీ సమూహం, ఇతర మైనారిటీ సమూహాలు ఉంటే మెజారిటీ మైనారిటీపై ఆధిపత్యం చెలాయిస్తుంది. వారిని అన్ని విధాలుగా అణచివేసే అవకాశం ఉంది

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**4. కింది వాటిని జతపర్చండి?**

ఎ. తిక్కన — 1. సుమతీ శతకం
బి. బద్దెన — 2. నిర్వచనోత్తర రామాయణం
సి. గోరటి వెంకన్న — 3. మల్లికా గుచ్ఛం
డి. మాడపాటి హనుమంతరావు — 4. వల్లంకి తాళం

1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**5. కింది జతల్లో సరైనది ఏది?**

ఎ. సదర్- దీపావళి
బి. అలయ్ బలయ్- దసరా
సి. హరితాళికా- వినాయక చవితి

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**6. కింది వాటిని జతపర్చండి?**

ఎ. పాకాల — 1. మెదక్
బి. ప్రాణహిత — 2. భద్రాద్రి కొత్తగూడెం
సి. కిన్నెరసాని — 3. వరంగల్
డి. పోచారం — 4. మంచిర్యాల
5. కరీంనగర్

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-5, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-1, బి-4, సి-5, డి-3

**7. సాలార్ జంగ్ మేధావి, సంస్కర్త, సమర్థవంతమైన పరిపాలకుడు. అతడి సంస్కరణలకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి?**

ఎ. ఇనాం భూ విధానాన్ని రద్దు చేసి రైత్వారీ విధానాన్ని ప్రవేశ పెట్టాడు
బి. శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచడానికి శరీర భాగాలను తొలగించడం వంటి కఠినమైన శిక్షలను ప్రవేశపెట్టాడు
సి. అతడు పాఠశాల విద్య, ఉన్నత విద్య రెండింటిపై దృష్టి సారించాడు
డి. అతడు పోలీస్ అధికారులకు ప్రతిభ, సామర్థ్యం, నైపుణ్యం ఆధారంగా జీతాలు చెల్లించే విధానాలు రూపొందించాడు

1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**8. జస్టిస్ జగన్ మోహన్ రెడ్డి కమిటీకి సంబంధించి సరైనవి గుర్తించండి?**

ఎ. సిటీ కాలేజీ, ఉస్మానియా ఆస్పత్రి ప్రాంతాల్లో జరిగిన కాల్పుల ఘటనలపై విచారణ జరిపేందుకు హోం శాఖ 1952లో జస్టిస్ జగన్ మోహన్ రెడ్డి కమిటీని నియమించింది
బి. అఖిల హైదరాబాద్ విద్యార్థి సమాఖ్య, పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్), కమ్యూనిస్ట్ పార్టీల నాయకులు కమిషన్ ముందు హాజరయ్యారు

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**9. సాలార్ జంగ్‌కు సంబంధించి సరికానిది?**

1) 1857 సిపాయి తిరుగుబాటు సమయంలో అతడు బ్రిటిష్ వారికి మద్దతు ఇచ్చాడు
2) అతడు బ్రిటిషర్ల పట్ల విధేయతతో ఉండటం కారణంగా వారి నుంచి బేరార్ ప్రాంతాన్ని తిరిగి పొందడంలో అతడికి విజయాన్ని అందించింది
3) బ్రిటిషర్లు అతడికి సాలార్‌జంగ్ అని బిరుదును ఇచ్చారు
4) సయ్యద్ హుస్సేన్ బిల్‌గ్రామి వ్యక్తిగత కార్యదర్శి

**10. హైదరాబాద్ రాజకీయ చరిత్రలో ముల్కీ ఉద్యమాలు ప్రముఖ పాత్ర పోషించాయి. దీనికి సంబంధించి ముల్కీ ఉద్యమాలకు కారణం ఏది?**

ఎ. అఫాఖీ మహమ్మద్ గవాన్ విధానాలు
బి. కుతుబ్‌షాహీల పోలీసులు
సి. సాలార్‌జంగ్ విధానాలు
డి. మీర్ మహబూబ్ అలీ ఖాన్ విధానాలు

1) ఎ, బి, సి 2) సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**11. తెలంగాణ ఉమ్మడి సంస్కృతిని మిశ్రమ సంస్కృతిగా అభివర్ణించవచ్చు. దీనికి సంబంధించి కింది వాటిలో సరైనది గుర్తించండి?**

ఎ. తెలంగాణ సంస్కృతిలో స్వర్గస్థులను ఆరాధించడం అంతర్భాగం
బి. ప్రకృతికి, జరుపుకొనే పండుగలకు మధ్య బలమైన సంబంధం ఉంది
సి. సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థకు తెలం గాణ తెగలు గొప్ప కేంద్రంగా పని చేస్తాయి
డి. దక్కనీ సంస్కృతి ప్రజల ఆలోచనా విధానాన్ని మాత్రమే కాకుండా వారి భాషను కూడా ప్రభావితం చేసింది

1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**12. చందా రైల్వే ఉద్యమం 1883కి సంబంధించి కింది వాటిలో సరైనది?**

ఎ. వరంగల్ నుంచి భద్రాచలం రైలు మార్గాన్ని చందా వరకు పొడిగించడాన్ని వ్యతిరేకిస్తూ ఇది ప్రారంభమైంది
బి. నిజాం పాలన చరిత్రలో తొలిసారి రైల్వే లైన్ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందించాలని కోరారు
సి. సింగరేణికి చెందిన నాణ్యమైన బొగ్గుకు డిమాండ్ ఏర్పడుతుందని నిజాం రాష్ట్ర ప్రజలు ఈ పథకాన్ని పూర్తిగా సమర్థించారు
డి. ఈ ఉద్యమం నిజాం రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలకు ఊపునిచ్చింది

1) ఎ, బి 2) బి 3) సి 4) ఎ, సి, డి

**13. తెలంగాణలోని గిరిజనుల ప్రస్తావనలో సరైనది?**

1) తలపాగాలకు అలంకార సాధనాలుగా ఎద్దుల కొమ్ములను ఉపయోగించడం గోండుల్లో ప్రబలంగా ఉంటుంది
2) జీవిత భాగస్వామికి విడాకులు ఇచ్చే స్వేచ్ఛ చెంచుల్లో గమనించారు
3) కొండా రెడ్డి తెగలను కొండ దొరలు అని కూడా అంటారు
4) లంబాడాలు ఏదైనా కార్యకలాపాన్ని ప్రారంభించడానికి పవిత్రమైన తేదీలను గుర్తించే ప్రత్యేక వ్యవస్థను కలిగి ఉన్నారు

**14. 1972లో సుప్రీంకోర్టు జీవో-36పై తుది తీర్పు వచ్చింది. ఈ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్-36 ....?**

1) సమర్థించింది
2) ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది
3) సవరించింది 4) కేటాయించింది

**15. కింది కమిటీలు, సంబంధం ఉన్న వ్యక్తుల్లో సరైనది ఏది?**

ఎ. తెలంగాణ పరిరక్షణ కమిటీ- కాటం లక్ష్మీనారాయణ
బి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల సమావేశం- ముజుర్ ఆలం
సి. సేఫ్‌గార్డ్స్ గ్రూప్ (భద్రతా సమూహం)- వెంకట్రామా రెడ్డి
డి. వేర్పాటువాద సమూహం- మల్లికార్జున్

1) ఎ, బి 2) బి, డి
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

**16. వ్యక్తులు, నినాదాలను జతపర్చండి?**

ఎ. కాళోజీ నారాయణ రావు — 1. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది
బి. దాశరథి కృష్ణమాచార్యులు — 2. జైత్రయాత్ర లేదంటే శవయాత్ర
సి. కేసీఆర్ — 3. నా తెలంగాణ కోటి రతనాల వీణ
డి. రావి నారాయణ రెడ్డి — 4. మా నిజాం రాజ్యం కల్తీ లేని మధ్యయుగపు భూస్వామ్య వ్యవస్థ

1) ఎ-1, బి-3, సి-2, డి-4 2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-2, బి-1, సి-4, డి-3

**17. ఏ సంవత్సరంలో హైదరాబాద్ నిజాం బ్రిటిష్ వారితో సైనిక సహకార ఒప్పందం కుదుర్చుకుని వారికి సామంతుడిగా మారాడు?**

1) 1798 2) 1800
3) 1805 4) 1857

**18. జల్ (నీరు) - జంగల్ (అడవి) - జమీన్ (భూమి)ఈ నినాదాన్ని భీం ఎవరి కోసం అందించాడు?**

1) బ్రిటిష్ నియంత్రణలో ఉన్న తేయాకు, కాఫీ తోటల్లో కార్మిక ఆందోళనల కోసం
2) గిరిజనుల స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడటం, పన్నులు వ్యతిరేకించడం
3) పశువులను మేపడానికి, వంట చేయడానికి, కట్టెలు సేకరించడానికి ‘బంబ్రం’, దుప్పపెట్టి పేరుతో పన్ను వసూలుకు వ్యతిరేకంగా
4) బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి



**19. కింది వారిలో ‘గిరిజన హైదరాబాద్’ రచయిత ఎవరు?**

1) బ్రెట్టీ ఎలిజబెత్
2) ఫ్యూరర్ హైమన్‌డార్ఫ్
3) ప్రొ. జయశంకర్ 4) బద్దం ఎల్లారెడ్డి

**20. ఫౌజ్‌దారీ అదాలత్ వేటిని సూచిస్తుంది?**

1) సివిల్ కోర్టు
2) ముస్లిం చట్టం అమలు కోర్టు
3) ప్రధాన న్యాయస్థానం
4) క్రిమినల్ కోర్టు

**21. 1857 తిరుగుబాటు సమయంలో హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెన్సీకి వ్యతిరేకంగా ఎవరు తిరుగుబాటు చేశారు?**

1) తుర్రెబాజ్ ఖాన్ 2) చీడా ఖాన్
3) అమీర్ ఖాన్ 4) మిర్జైడా అలీ

**22. నృత్యం, వివరణలను జతపర్చండి?**

ఎ. దండారియా — 1. హైదరాబాద్ ప్రాంతంలోని సిద్దిలు అనే ప్రత్యేక తెగవారు మాత్రమే దీన్ని ఆచరిస్తున్నారు
బి. ఢమాల్ — 2. కాకతీయుల కాలం నాటి యుద్ధ వీరులు యుద్ధభూమికి బయలుదేరే ముందు చేసిన నృత్యం ఇది
సి. మాధురి — 3. ఇది తెలంగాణలోని గోండులు అభ్యసించే నృత్య రూపం
డి. పేరిణి — 4. ఈ నృత్యం ప్రధానంగా శ్రావణ మాసంలో వర్షాకాలంలో మాత్రమే ప్రదర్శిస్తారు

1) ఎ-3, బి-4, సి-1, డి-2 2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-3, బి-1, సి-4, డి-2 4) ఎ-2, బి-3, సి-1, డి-4

**23. భారత ప్రభుత్వంతో నిజాం స్టాండ్‌స్టిల్ ఒప్పందానికి సంబంధించి సరైనవి?**

ఎ. ఒప్పందం ప్రకారం హైదరాబాద్ రాజ్యం ఢిల్లీలో తన ప్రతినిధిని నియమించింది, దానికి బదులుగా భారతదేశం హైదరాబాద్‌లో తన ప్రతినిధిని నియమించింది
బి. దీనిపై అప్పటి భారత గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్, హైదరాబాద్ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ సంతకం చేశారు
సి. ఈ ఒప్పందం ఒక సంవత్సరం పాటు చెల్లుబాటయ్యేది

1) బి 2) ఎ, సి 3) సి 4) ఎ, బి, సి

**24. భారత ప్రభుత్వం ‘ఆపరేషన్ పోలో’ పోలీస్ చర్యను చేపట్టడానికి గల కారణాలేవి?**

ఎ. రజాకార్ల దౌర్జన్యాలు, నిజాం నిరంకుశ పాలనను అణచివేయడానికి
బి. అప్పటి హైదరాబాద్ రాజ్యంలో కమ్యూనిస్టుల తిరుగుబాటును అణచివేయడానికి
సి. శాంతి భద్రతలను నెలకొల్పడానికి

1) ఎ, బి 2) ఎ, సి
3) సి 4) ఎ, బి, సి

**25. కేఆర్ ఆమోస్‌కు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి?**

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**26. రజాకార్ల గురించి సరైనది ఏది?**

ఎ. 1940లో భారత స్వాతంత్ర్య ఉద్యమంలో హైదరాబాద్ నిజాంకు పరోక్షంగా మద్దతు ఇచ్చినది మిలీషియా వారు
బి. వారు బ్రిటిష్ రాజ్‌ను ఎదిరించిన స్వాతంత్ర్యం సమరయోధులు
సి. వారికి ఖాసిం రజ్వీ నాయకత్వం వహించారు. వారి కార్యకలాపాల్లో బెదిరింపు, కిడ్నాప్, హింస ఉన్నాయి
డి. ఆపరేషన్ పోలో తర్వాత వాటిని రద్దు చేశారు

1) ఎ 2) ఎ, బి, డి
3) ఎ, సి 4) ఎ, సి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-3, | 3-3, | 4-4, |
| 5-1, | 6-3, | 7-3, | 8-3, |
| 9-2, | 10-3, | 11-4, | 12-3, |
| 13-2, | 14-1, | 15-4, | 16-1, |
| 17-1, | 18-2, | 19-2, | 20-4, |
| 21-1, | 22-3, | 23-4, | 24-4, |
| 25-4, | 26-4. | | |


**టి.సురేష్‌కుమార్**
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్


